క్లుప్తంగా

తాగునీటి సరఫరాకు బ్రేక్



టీ.వీరాపురం వద్ద మరమ్మతు పనులు చేస్తున్న సిబ్బంది

రాయదుర్గం టౌన్: పట్టణానికి మంచినీరు సరఫరా చేసే డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హెచ్చెల్సీ తాగునీటి పథకం పంపింగ్ పైప్‌లైన్‌కు టీ.వీరాపురం గ్రామం వద్ద భారీ స్థాయిలో లీకేజీ ఏర్పడింది. శనివారం రాత్రి పైప్‌లైన్‌కు లీకేజీ ఏర్పడడంతో ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది పంపింగ్‌ను నిలిపివేశారు. ఆదివారం ఉదయం నుంచి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు పనులు ప్రారంభించారు. మరమ్మతుల కారణంగా ఆదివారం, సోమవారం రెండు రోజుల పాటు పట్టణంలో నీటి సరఫరా జరగదని, ప్రజలు సహకరించాలని కమిషనర్ దివాకర్‌రెడ్డి కోరారు. అవసరమైన చోట్ల నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తామన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడికి పరామర్శ



గూబనపల్లి నాగరాజును పరామర్శిస్తున్న పార్టీ సమన్వయకర్త తలారి రంగయ్య

కళ్యాణదుర్గం: అనారోగ్యంతో బాధపడుతూ ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ నాయకుడు గూబనపల్లి నాగరాజును పార్టీ కళ్యాణదుర్గం సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య పరామర్శించారు. కళ్యాణదుర్గం పట్టణంలోని ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు హనుమంతరెడ్డి, కళ్యాణదుర్గం, కంబదూరు, బ్రహ్మసముద్రం మండలాల కన్వీనర్లు గోళ్ల సూరి, ఎంఎస్ రాయుడు, చంద్రశేఖర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆంజనేయులు, తిప్పేస్వామి, ఎస్సీసెల్ తాలూకా అధ్యక్షుడు తిప్పేస్వామి, నాయకులు బిక్కి హరి, షేక్షావలి, పాండు, టైలర్ శీను, రాజు, మల్లి, జానీ, మోహన్ తదితరులు ఉన్నారు. అలాగే కంబదూరు మండలం చెన్నంపల్లిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త అనీల్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆదివారం పార్టీ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య, వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు బొమ్మయ్య స్థానిక నాయకులు పరామర్శించారు.

శుభకార్యం

కళ్యాణదుర్గం: వైఎస్సార్‌సీపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు కురబ రేవన్న కుమార్తె దివ్యశ్రీ వె- ప్రవీణ్ వివాహం ఆదివారం కళ్యాణదుర్గం పట్టణంలోని గోవిందరాజుల కల్యాణ మండపంలో జరిగింది. వివాహానికి మాజీ ఎంపీ, పార్టీ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు తిప్పేస్వామి, ఎల్ఎం మోహన్‌రెడ్డి, సీఈసీ సభ్యుడు ఉమా మహేశ్వర నాయుడు, పారిశ్రామిక వేత్త జీకే కృష్ణమూర్తి, జిల్లా అధికార ప్రతినిధి ప్రియాంక, పార్టీ శ్రేణులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

క్రికెట్ టోర్నీ విజేత కణేకల్లు



ట్రోఫీ అందుకుంటున్న కణేకల్లు ఆర్డీటీ జట్టు

కణేకల్లు: స్థానిక జెడ్పీహైస్కూల్ మైదానంలో ఆదివారం హోరాహోరీగా సాగిన సైఫుల్లా మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో కణేకల్లు ఆర్డీటీ జట్టు విజయం సాధించింది. కొండాపురం జట్టుపై కణేకల్లు ఆర్డీటీ జట్టు ఘన విజయం సాధించింది. విజేతకు రూ.20 వేలు, రన్నర్ జట్టుకు రూ.10 వేల నగదును నిర్వాహకులు అందజేశారు. కార్యక్రమంలో పీడీ గోపాల్‌రెడ్డి, కణేకల్లు వైస్ సర్పంచు పెద్దదేవర నబీషా, సీనియర్ క్రీడాకారులు శర్మస్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆమిద్యాల లిఫ్ట్‌కు మోక్షం

ఆమిద్యాల-రాకెట్ల లిఫ్ట్ వివరాలు	
లిఫ్ట్ పరిధిలో మొత్తం ఆయకట్టు: 8 వేలు	
జగనన్న ప్రభుత్వం లిఫ్ట్‌కు మంజూరు చేసిన నిధులు: రూ.8.50 కోట్లు	
ఆమిద్యాల నుంచి కణేకల్లు మండలం సొల్లాపురం వరకూ 6 కి.మీ నిర్మాణం	
లిఫ్ట్ పరిధిలో ఆయకట్టు వివరాలు:	
గ్రామం పేరు	మొత్తం ఆయకట్టు (ఎకరాల్లో)
రాకెట్ల	2,749.902
ఆమిద్యాల	3,137.618
సొల్లాపురం	1,299.676
ఎన్.హనుమాపురం	812.804

- వైఎస్సార్ హయాంలో లిఫ్ట్ నిర్మాణానికి అనుమతులు
- జగన్ ప్రభుత్వంలో భూసేకరణతో పాటు నిధుల మంజూరు
- తాజాగా నిధులు మంజూరు చేసినట్లు ప్రకటించిన కూటమి ప్రభుత్వం
- ఫలించిన విశ్వ కృషి



రాకెట్ల వద్ద ఆమిద్యాల లిఫ్ట్ కోసం తవ్విన కాలువ



ఆమిద్యాల లిఫ్ట్ మంజూరు కోసం దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్‌కు విన్నవిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ (ఫైల్)



ఆమిద్యాల లిఫ్ట్‌కు నిధులు మంజూరు చేసినందుకు అప్పటి సీఎం వైఎస్ జగన్‌కి కృతజ్ఞతలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ (ఫైల్)

ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గ ఆయకట్టుకు నీరందించేందుకు ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి చేసిన కృషి ఫలించింది. 2009లో అప్పటి ముఖ్యమంత్రి దివగంత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి హయాంలోనే విశ్వేశ్వరరెడ్డి ఆమిద్యాల-రాకెట్ల లిఫ్ట్ నిర్మాణం చేపట్టాలని పూర్తి స్థాయి నివేదికతో పలుమార్లు కలిసి విన్నవించారు. దీనిపై స్పందించిన వైఎస్సార్ లిఫ్ట్ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. ఆ తర్వాత 2020లో తిరిగి లిఫ్ట్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ పనులు చేపట్టి ఆయకట్టు రైతులను ఆదుకునేలా కృషి చేయాలని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి విన్నవించారు. ఈ మేరకు 2021 అక్టోబర్ 10న భూసేకరణ చేపట్టాలని ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రెండు రోజుల క్రితం జరిగిన కేబినెట్ సమావేశంలో ఆమిద్యాల ఎత్తిపోతల పథకానికి రూ 33.60 కోట్లు మంజూరు చేస్తూ తీర్మానం చేసింది.

విశ్వ చొరవ.. భూ నిర్వాసితులకు పరిహారం

హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టు పరిధిలోని సెకెండ్ ఫేస్ 34వ ప్యాకేజీలో భాగంగా ఆమిద్యాల లిఫ్ట్ పనులు 2020లో ఉరవకొండ మండలం రాకెట్ల గ్రామంలోని హంద్రీ-నీవా 203వ కిలోమీటరు నుంచి కాలువ తవ్వకం పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులకు 2023-24 వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.8.50 కోట్లు కేటాయించింది. ఆయకట్టు రైతులకు ఎకరాకు రూ.8 లక్షలు ఇచ్చేలా చర్యలు తీసుకుంది. అయితే ఆమిద్యాల, రాకెట్ల గ్రామాలతో పాటు ప్రస్తుత ఆర్థిక శాఖ మంత్రి కేశవ్ సొంత గ్రామం కౌకుంట్ల పంచాయతీలో లిఫ్ట్ పరిధిలో వచ్చే ఆయకట్టు రైతులు మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డిని కలిసి పరిహారం పెంచేలా తమకు న్యాయం చేయాలని విన్నవించారు. ఆయకట్టు రైతులకు న్యాయం చేసేలా విశ్వ పలుమార్లు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తో పాటు ఇరిగేషన్ శాఖ అధికారులను కలిసి చివరికు ఎకరాకు రూ.12 లక్షల చొప్పున పరిహారం అందించేలా కృషి చేశారు. మాజీ ఎమ్మెల్యే కృషి ఫలితంగా తమకు న్యాయపరమైన పరిహారం అందిందని ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేశారు. రైతులకు పరిహారం అందించేందుకు సిద్ధమైన తరుణంలో టీడీపీ నేతలు వైఎస్సార్‌సీపీకి మంచి పేరు వస్తుందన్న అక్కసుతో కోర్టుకెళ్లారు. దీంతో పరిహారం పంపిణీ ఆగిపోయింది.

వైఎస్సార్ చలువతోనే ఆమిద్యాల లిఫ్ట్



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి చలువతో ఆమిద్యాల లిఫ్ట్ సాకారం అయింది. దీనికి కార్యరూపం దాల్చేలా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చొరవ చూపారు. మాజీ ఎమ్మెల్యే, రైతు బిడ్డ వై.విశ్వేశ్వరరెడ్డి విశేష కృషి ఫలితంగా మాజీ సీఎం వైఎస్ జగన్ భూసేకరణ చేపట్టి పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకున్నారు.

– తేజోనాథ్, రైతు ఆమిద్యాల


ఆయకట్టు రైతులు వైఎస్ జగన్‌కు రుణపడి ఉంటారు



ఆయకట్టు రైతులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు నియోజకవర్గ ఇన్‌చార్జ్ విశ్వేశ్వరరెడ్డి రుణపడి ఉంటారు. ఆమిద్యాల లిఫ్ట్ వల్ల 8 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని విశ్వేశ్వరరెడ్డి ఎంతో కృషి చేశారు. కాలువ నిర్మాణం కోసం భూములు కోల్పోయిన రైతులకు న్యాయపరమైన పరిహారం అందించేలా చేశారు.

– అశోక్, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర నాయకులు, రాకెట్ల గ్రామం

పెన్షనర్ల అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



రామాంజనేయులు



సత్యనారాయణ

రాయదుర్గంటౌన్: గుమ్మఘట్ట, డీ హీరేహాళ్, రాయదుర్గం మండలాల రిటైర్డ్ పెన్షనర్ల అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద ఉన్న పెన్షనర్ల భవనంలో ఆదివారం ఈ కార్యక్రమం జరిగింది. అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా 26వ సారి ఈ రామాంజనేయులును సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేట్ అధ్యక్షుడిగా ముత్యాలరెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.సత్యనారాయణ, కోశాధికారిగా నాగరాజుశెట్టి, ఉపాధ్యక్షుడిగా ఎం.గోవిందరాజులు, పి.లక్ష్మీనారాయణరెడ్డి, వీరభద్రయ్య, శాంతరాజ్, సంయుక్త కార్యదర్శులుగా అబ్దుల్‌బారి, గోపాలకృష్ణ, సంజీవరెడ్డి, సిద్ధప్పతోపాటు 13 మందిని ఎగ్జిక్యూటీవ్ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

మహిళకు పాముకాటు



చికిత్స పొందుతున్న సుశీలమ్మ

రాయదుర్గంటౌన్: ఓ వ్యవసాయ మహిళా కూలీ పాముకాటుకు గురై ఆస్పత్రి పాలైంది. బ్రహ్మసముద్రం మండలం గుడిపల్లికి చెందిన సుశీలమ్మ కూలీ పని నిమిత్తం ఆదివారం ఉదయం గ్రామ సమీపంలోని మొక్కజొన్న తోటకు వెళ్లింది. పనిచేస్తుండగా సుశీలమ్మ కాలుకు పాముకాటు వేసింది. గమనించి తోటి కార్మికులు ఆమె హుటాహుటిన రాయదుర్గంలోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలు విష పురుగులతో జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ లైసెన్స్ రెన్యువల్ చేయండి



కేంద్ర హోం శాఖ కార్యాలయానికి రాసిన పోస్ట్ కార్డులు చూపుతున్న దృశ్యం

బ్రహ్మసముద్రం: నిరుపేదలకు సేవలందిస్తున్న ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రెన్యువల్ రెన్యూవల్ చేయాలని ఉపాధ్యాయుడు రాజన్న కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ భవనంలో పలువురు విద్యార్థులు, ఆర్డీటీ లబ్ధిదారులతో కలసి లేఖలు రాశారు. కార్యక్రమంలోఆనంద్, లోకేష్, శివన్న, ఈరన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ వైద్యుడిగా అశోక్



వైద్య సేవలందిస్తున్న డాక్టర్ అశోక్

కూడేరు: తమ డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా పీహెచ్‌సీ డాక్టర్లు 10 రోజులు నుంచి సమ్మెబాట పట్టిన విషయం విదితమే. ఇందులో భాగంగా స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ ఉషారాణి సమ్మెలోకి వెళ్లారు. దీంతో వైద్యశాఖ ఉన్నతాధికారులు తాత్కాలికంగా పీహెచ్‌సీ డాక్టర్‌గా అశోక్‌ను నియమించారు. ఆదివారం ఆయన డాక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. పీహెచ్‌సీకి వచ్చిన రోగులకు వైద్య సేవలందించారు. డాక్టర్ ఉషారాణి సమ్మె విరమించి వచ్చేంత వరకు ఇక్కడే కొనసాగుతూ వైద్య సేవలందించనున్నట్లు డాక్టర్ అశోక్ తెలిపారు.

నీలగిరిస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



అలంకరణలో నీలగిరిస్వామి

వజ్రకరూరు: స్థానిక కురుబవీధిలోని నీలగిరి స్వామి ఆలయంలో ఆదివారం సాయంత్రం స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. స్థానికులతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.

పీహెచ్‌సీలో నిలిచిన వైద్య సేవలు



విజయవాడలో జరుగుతున్న వైద్యుల నిరసన శిబిరంలో రాయదుర్గం డివిజన్ పీహెచ్‌సీ వైద్యులు



వైద్యుడు లేకపోవడంతో పీహెచ్‌సీలో ఖాళీ కుర్చీ దర్శనమిస్తున్న దృశ్యం

రాయదుర్గంటౌన్: పల్లె వైద్యం పడకేసింది. ఏపీ ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిమాండ్ల పరిష్కారం కోసం వైద్యులు చేపట్టిన ఆందోళన ఆదివారానికి 10వ రోజుకు చేరుకుంది. రాయదుర్గం నియోజకవర్గ డివిజన్ పరిధిలో మొత్తం 11 పీహెచ్‌సీలు ఉన్నాయి. వీటిలో గుమ్మఘట్ట, తాళ్లకెర, డి.హీరేహాళ్, నాగలాపురం, బొమ్మనహాళ్, ఎర్రగుంట, శ్రీధరఘట్ట, తాళ్లకెర, కణేకల్లు, బెళుగుప్ప పీహెచ్‌సీలు ఉన్నాయి. బంద్ కారణంగా వైద్యుల కుర్చీలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. వైద్యం కోసం ఆస్పత్రులకు వచ్చి రోగులు వెనుదిరుగుతున్నారు. పట్టణానికి వెళ్లి ప్రైవేటు వైద్యులను ఆశ్రయించాల్సి వస్తోంది. ఇంత జరుగుతున్నా టీడీపీ కూటమి పాలకులు వైద్యుల డిమాండ్ల పరిష్కారంలో ఏమాత్రం చొరవచూపకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఏపీ పీహెచ్‌సీ డీఏ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సందేశ్‌కుమార్ 'సాక్షి'తో మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకూ సమ్మె కొనసాగిస్తామన్నారు. వైద్యుల ఇన్ సర్వీసు పీజీ కోటాను పునరుద్ధరించాలని, టైమ్ బౌండ్ పదోన్నతులు అమలు చేయాలని, పీహెచ్‌సీ వైద్యులకు కచ్చితమైన పనిగంటలను నిర్దేశించాలన్నారు. మొత్తం 11 డిమాండ్లతో విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్నామని, ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఉమా మహేశ్వరనాయుడుకు సన్మానం



పార్టీ సీఈసీ సభ్యుడు ఉమాను సత్కరిస్తున్న నాయకులు

బ్రహ్మసముద్రం: వైఎస్సార్‌సీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు మాది నేని ఉమామహేశ్వర నాయుడును వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరప్ప ఘనంగా సన్మానించారు. ఆదివారం కళ్యాణదుర్గంలోని ఉమా స్వగృహంలో ఆయన్ను సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితో వైఎస్సార్‌సీపీలో అన్ని వర్గాలకు సముచిత స్థానం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కమిటీ మాజీ కార్యదర్శి అశోక్‌రెడ్డి, మండల మాజీ కన్వీనర్ బసవరాజు, వైస్ ఎంపీపీ వెంకటేష్‌నాయక్, ఎంపీటీసీ బుసప్ప, సర్పంచ్ ఆదినారాయణరెడ్డి, జిల్లా పంచాయతీరాజ్ విభాగ కార్యదర్శి మంజునాథ, మాజీ ఎంపీపీ మహదేవప్ప, మాజీ ఎంపీటీసీ పోలేపల్లి లోకేష్, రైతు విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు అభిలాష్‌రెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షుడు పాతలింగప్ప, కోనాపురం రాజు , మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు మహలింగ, హనుమంతరెడ్డి, శరణప్ప , గంగాధర తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తకు ఆర్థిక సాయం అందజేత..

కళ్యాణదుర్గం: కంబదూరు మండలం చెన్నంపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త అనిల్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆదివారం పార్టీ సీఈసీ సభ్యుడు మాదినేని ఉమా మహేశ్వర నాయుడు ఆయనను పరామర్శించి ధైర్యం చెప్పారు. వైద్య ఖర్చులకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. పరామర్శించిన వారిలో పార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి తలారి సత్తి, మంజు, నరేష్, అనీల్ తదితరులు ఉన్నారు.

దేశ సేవే ఆర్‌ఎస్‌ఎస్ ప్రథమ లక్ష్యం



మాట్లాడుతున్న ఆర్‌ఎస్‌ఎస్ ప్రతినిధి మధుకర్‌జి

కూడేరు: దేశ వే ప్రథమ లక్ష్యంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్‌ఎస్‌ఎస్) పని చేస్తోందని బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ అన్నారు. ఆదివారం కూడేరులో సంఘ్ శత జయంతి వేడుకలను ఆర్‌ఎస్‌ఎస్ , బీజేపీ నేతలు ఘనంగా జరుపుకున్నారు. మధుకర్ సంఘ్‌సేవలను వివరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, నేతలు వెంకటేష్, చిరంజీవి రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఆంజనేయులు, రఘునాథ్ రెడ్డి, అశోక్ రెడ్డి, నాగేంద్ర, నాగరాజు, ప్రదీప్, ఆర్‌ఎస్‌ఎస్ సేవకులు పాల్గొన్నారు.

దేశభక్తిని పెంపొందించిన ఘనత ఆర్‌ఎస్‌ఎస్‌దే

ఉరవకొండ: ప్రజల్లో జాతీయభావం, దేశభక్తి పెంపొందించిన ఘనత ఆర్‌ఎస్‌ఎస్‌దేనని పాల్తూరు మఠం పీఠాధిపతి చెన్నవీరశివాచార్య మహస్వామి తెలిపారు. ఆదివారం స్థానిక లయన్స్‌క్లబ్ కార్యాలయ ఆవరణలో రాష్ట్రీయ స్వయం సేవక్‌సంఘ్ శతజయంతి వేడుకలు నిర్వహించారు. పట్టణంలో ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవాహ సుబ్రమణ్యం, ఉరవకొండ కార్యవాహ వినోద్‌కుమార్, బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ షాషావలి, సభ్యులు సాధువిక్రమ్, గోపిచారి, ఎర్రిస్వామి, ఓకె వరుణ్, విజయ్‌కుమార్, సురేంద్ర, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సమాజం కోసం పాటుపడాలి

కళ్యాణదుర్గం: ప్రతి ఒక్కరూ సమాజం కోసం పాటుపడాలని ఆర్‌ఎస్‌ఎస్ ప్రతినిధి మధుకర్‌జి అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ స్థాపించి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం కళ్యాణదుర్గంలోని మార్కెట్ యార్డులో విజయ దశాబ్ది ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులుగా మధుకర్‌జితో పాటు ప్రముఖ డాక్టర్ లింగారెడ్డి, జ్ఞానభారతి రమేష్‌బాబు హాజరై మాట్లాడారు. యువకులు దేశ సేవలో భాగస్వాములు కావాలన్నారు. అంతకు ముందు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు, యువత పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలి



మాట్లాడుతున్న పీఠాధిపతులు

వజ్రకరూరు: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని వివిధ మఠాల పీఠాధిపతులు పిలుపునిచ్చారు. ఆదివారం గంజికుంట గ్రామంలోని ఉమామహేశ్వర గురుపీఠం(ప్రణవానంద ఆశ్రమం)లో ఆశ్రమ ధర్మకర్త మఠం ఉమాదేవి ఆధ్వర్యంలో శివస్వరూపానందగిరి గురు వరస్వాములవారి 28వ పుణ్యారాధనమహోత్సవం ప్రారంభమైంది. ప్రణవానందగిరి గురుస్వామి(ఉమా మహేశ్వరగురుపీఠం, లత్తవరం), గురుచరణానందగిరి మాతాజీ(గురుశంకరానందగిరిసేవాశ్రమం, కొక్కర చేడు), గురుసేవానందస్వామి(కమలపాడు), శివానందమాతాజీ(అనాధీశ్వర ఆశ్రమం, విశాఖపట్టణం) హాజరయ్యారు. ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలని మఠాధిపతులు పిలుపునిచ్చారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆశ్రమ ధర్మకర్త మఠం ఉమాదేవి, కార్యకర్తలు ఆవుల హరిప్రసాద్, తత్రకల్లు రామలింగప్ప, విరూపాక్షి, మల్లికార్జున, బసవరాజు, రామాంజనేయులు పాల్గొన్నారు.

సారూ.. కంపచెట్లను తొలగించరూ



విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట డివైడర్ల మధ్యలో ఏపుగా పెరిగిన కంపచెట్లు

కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం-అనంతపురం ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన డివైడర్ల మధ్య కంపచెట్లు ప్రమాదకరంగా మారాయి. పట్టణ సుందరీకరణలో భాగంగా డివైడర్ల మధ్య ఏర్పాటు చేసిన పూలమొక్కల మధ్యలో కంపచెట్లు పెరిగి వాహనదారులను ఇబ్బందులు గురి చేస్తున్నాయి. డివైడర్ల మధ్యలో మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పలువురు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి కంపచెట్లను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



అప్పటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

బ్రహ్మసముద్రం: మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ హైస్కూల్‌లో 2009-2010లో చదివిన పదో తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం హెచ్‌ఎం నరసింహప్ప, ఉపాధ్యాయులు పవన్ , సతీష్ షాజాహన్, సుధాకర్, పీఈటీ ఎర్రిస్వామి, జయమ్మ, ఉమా, రజినిని ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.

అ'పూర్వ' సమ్మేళనం



సమావేశమైన ప్రభుత్వ జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థినులు



ఎస్‌కే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కలిసిన పూర్వ విద్యార్థులు

ఉరవకొండ: స్థానిక ఎస్‌కె ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆదివారం ఒక అరుదైన ఘట్టానికి వేదికైంది. 25 ఏళ్ల తరువాత అపూర్వ కలయికతో ఉద్విగ్నభరిత వాతావరణం నెలకొంది. 1999-2000 టెన్త్ పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల కలయికతో పాఠశాలలో సందడి నెలకొంది. స్థానిక పాతమార్కెట్ వద్ద ఉన్న జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి బ్యాచ్ చదివిన విద్యార్థినులు, ఎస్‌కె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన విద్యార్థుల సమ్మేళనం జరిగింది. అంతకుముందు చదువులు చెప్పిన గురువులను వారు పట్టణంలో భారీ ర్యాలీగా పాఠశాలలకు తీసుకొచ్చారు. అనంతరం గురువులు శ్రీనివాసులు, మస్తాన్‌వలి, ఆంజినేయులు, వీరన్న, కృష్ణమూర్తి, రామకృష్ణ, రాజేశ్వరీదేవి, ప్రమీలను ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జానకిరామ్, తయ్యాబ్, రమేష్, చంద్రశేఖర్‌గౌడ్, వరప్రసాద్, ఖలీల్, మంజు, మహేష్, సలాం, బిందు, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.